సాక్షి పల్నాడు

మంగళవారం । 11 । ఏప్రిల్ । 2023



తాపడం పనులకు రూ.5 లక్షల విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): మల్లేశ్వర స్వామి ఆలయ బంగారు తాపడం పనులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు సోమవారం రూ.5 లక్షలు విరాళం అందజేశారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్ యార్డులో సోమవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.5,600, గరిష్ట ధర రూ.8,500, మోడల్ ధర రూ.7,000 వరకు పలికింది.

కలిమిశ్రీకి సాహితీ తపస్వి పురస్కారం



విజయవాడ కల్చరల్: కవి, రచయిత కె.సాంబశివరావు (కలిమిశ్రీ) పద్మభూషణ్ జామవా సాహితీ తపస్వి పురస్కారానికి ఎంపికయ్యారు. కలిమిశ్రీకి పలువురు రచయితలు, కవులు అభినందనలు తెలిపారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (మంగళ)	సహార్ (బుధ)
నరసరావుపేట	6:29	4:37
గుంటూరు	6:27	4:38
బాపట్ల	6:27	4:38

న్యూస్‌రీల్

ఉర్దూ బాలుర జూనియర్ కళాశాలలో ప్రవేశాలు

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ గురుకుల ఉర్దూ బాలుర జూనియర్ కళాశాలలో 2023–24 విద్యాసంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ శిరీష సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కోస్తాంధ్రలోని తొమ్మిది జిల్లాల వారీగా ముస్లిం, మైనార్టీ విద్యార్థులకు పాత గుంటూరు నందివెలుగురోడ్డులో నిర్వహిస్తున్న ఏపీఆర్ ఉర్దూ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ ఇంగ్లిష్ మీడియంలో చేరేందుకు ఆసక్తి గలవారు ఏపీఆర్‌జేసీ సెట్‌తో సంబంధం లేకుండా ఈనెల 24లోపు httpr://aprr.apcfrr.in/ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడంతో పాటు ముస్లిం, మైనార్టీగా నమోదైన ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు నందివెలుగురోడ్డులోని కళాశాలలోగానీ, 9701451826, 9849559611 నంబర్లలోగానీ సంప్రదించాలని సూచించారు.

బ్యాక్‌లాగ్ పోస్టులకు 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు

నెహ్రూనగర్: ఉమ్మడి గుంటూరు జిల్లాలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 54 ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాక్ పోస్టులకు సంబంధించి ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్, జిల్లా సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. గతంలో దరఖాస్తుకు ఆఖరు తేదీ 11వ తేదీ వరకు మాత్రమే ఉండగా, అభ్యర్థుల కోరిక మేరకు దరఖాస్తుల స్వీకరణ గడువును 11 నుంచి 18వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

ట్రాఫిక్‌పై ప్రత్యేక డ్రైవ్



జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్

నగరంపాలెం: జిల్లాలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ సోమవారం ఒక ప్రకటనలో పోలీసు అధికారులను ఆదేశించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిని, నెంబరు ప్లేట్‌లేని వాహనదారులను, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించి, చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిబంధనలు పాటించనివారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

యార్డుకు 1,36,551 బస్తాల మిర్చి రాక



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు సోమవారం 1,36,551 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,29,938 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి రూ.26,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగి, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.27,000 వరకు పలికింది. తాలు రకం మిర్చికి రూ.6,000 నుంచి రూ.13,500 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 94,559 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద సోమవారం 1016 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 0 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 90 క్యూసెక్కులు, తూర్పు కెనాల్‌కు 78 క్యూసెక్కులు, పశ్చిమ కెనాల్‌కు 0 క్యూసెక్కులు, నిజాంపట్నం కాలువకు 0 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 420 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు.

జగనన్నకు జేజేలు పలుకుదాం

- రైతుల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధితో కృషి
- ఒంగోలు జాతి పశువుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు
- మంత్రులు ఆర్‌కే రోజా, ఆదిమూలపు, అంబటి, ఎంపీ నందిగం, ప్రభుత్వ విప్ పీఆర్కే
- నందడిగా జాతీయస్థాయి ఎడ్ల పందేలు
- మూడోరోజు పోటీపడిన 14 జతలు



మాట్లాడుతున్న ఎంపీ నందిగం సురేష్, వేదికపై మంత్రులు ఆర్‌కే రోజా, అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్

మాచర్ల: రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలకు చేయూతనిస్తూ పేద వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగన్‌కు జేజేలు పలకాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా పేర్కొన్నారు.

పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే)లతో కలిసి సోమవారం మహాలక్ష్మి కోల్డ్ స్టోరేజీ ఎదురునిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల పోటీలను మంత్రి రోజా ప్రారంభించారు. తొలుత లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు జరిపి, జ్యోతి ప్రజ్వలన జరిపి జాతీయస్థాయి ఎడ్ల పందేలను ప్రారంభించారు. మంత్రి రోజా మాట్లాడుతూ రాష్ట్రంలో ఒంగోలు జాతి పశువుల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ విప్ పీఆర్కేకు మరోసారి అండగా నిలవాలన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలందిస్తానన్నారు. పీఆర్కే ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో ఎడ్ల పందేల పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఎడ్ల పందేలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లోనూ ప్రతి రైతుకు ప్రయోజనం కలిగించే విధంగా కృషి చేస్తానన్నారు. వైఎస్సార్ సీపీ మూడు జిల్లాల కో–ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ శౌంరిరెడ్డి నర్సిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు ఉప్పలపాటి జాని, కామనబోయిన కోటయ్య, బూదాల మరియమ్మ, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మను తురక కిషోర్ పాల్గొన్నారు.



ఎడ్ల పోటీలు ప్రారంభిస్తున్న మంత్రులు ఆర్‌కే రోజా, అంబటి రాంబాబు, ప్రభుత్వ విప్ పీఆర్కే

సీఎం జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు : మంత్రి అంబటి

ప్రతిపక్షాలన్నీ కలసికట్టుగా వచ్చినా సీఎం వైఎస్ జగన్ గెలుపును, ఆయన ప్రభంజనాన్ని అడ్డుకోలేరని మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్‌లు విడివిడిగా వస్తే గెలవలేమని భావించే పొత్తులకు తొందరపడుతున్నారన్నారు. సింగిల్‌గా రమ్మంటే మా చేత కాదని చేతులెత్తేస్తున్నారని, ఇదే సీఎం జగన్ గెలుపునకు నిదర్శనమన్నారు. గతంలో ఏ సీఎం చేయలేని విధంగా సంక్షేమ ఫలాలను నేరుగా పేదల ఖాతాలలోనే వేస్తున్నారని, అందుకే సీఎం జగన్ జగన్ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలోని 175 స్థానాల్లో వైఎస్సార్ సీపీ గెలవబోతుందన్నారు. మాచర్లలో గతంలో కన్నా మంచి మెజార్టీతో మరోసారి పీఆర్కే గెలవబోతున్నారన్నారు.

జగనన్న వీర సైనికుడు పీఆర్కే : మంత్రి ఆర్‌కే రోజా

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వీర సైనికుడుగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఉన్నారని, ఎన్ని కష్టాలొచ్చినా ఎదురొడ్డి నిలిచి జగనన్నకు అండగా నిలిచాడని రాష్ట్ర పర్యాటక శాఖ ఆర్కే రోజా పేర్కొన్నారు. మహానేత వైఎస్సార్ మరణం తరువాత కష్టకాలంలో ఉన్న జగనన్న వెంట పీఆర్కే నడిచారని ఆమె అన్నారు. ఎవరు ఎంత భయపెట్టినా, ఎన్ని కష్టాలొచ్చినా నిరంతరం పోరాటం చేసి నాలుగు సార్లు వరుసగా ఎమ్మెల్యే అయిన ఘనత పీఆర్కేదేనన్నారు. చంద్రబాబు, పవన్‌లు కలిసివచ్చినా వైఎస్సార్ సీపీని ఓడించలేరన్నారు. మంచి పరిపాలన అందిస్తేనే ఓటు వేయమని కోరే ధైర్యం ఒక్క సీఎం వైఎస్ జగన్‌కే ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్‌ను ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని ఆంధ్రా జగనన్న అడ్డా అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో మహిళా దినోత్సవం రోజు పోలీసులతో నన్ను అరెస్టు చేయించి, ఇదే మాచర్లకు అవమానకరంగా తీసుకొచ్చారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అదే పోలీసులతో గౌరవ ప్రదంగా మాచర్లకు రావటం అదృష్టమన్నారు.

కొనసాగిన పోటీలు..

మూడో రోజు ఎనిమిది పళ్ల జతలకు సంబంధించి 14 జతలు రాగా రాత్రి వరకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను శ్రీనివాసశర్మ, పోలూరి నరసింహారావు, కొత్తమాసు పాండురంగారావు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వేదిక పై మంత్రులు ఆర్‌కె రోజా, అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేష్, ఎంపీ నందిగం సురేష్‌లను ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్‌లు సత్కరించారు.

ఐజీ సహకారం మరిచిపోలేం

- ప్రకాశం, బాపట్ల ఎస్పీలు మలికాగర్గ్, వకుల్ జిందాల్
- ఐజీ త్రివిక్రమ్ వర్మ దంపతులకు ఘన సన్మానం



ఐజీ త్రివిక్రమ్ వర్మ దంపతులను ఘనంగా సన్మానిస్తున్న పోలీసు అధికారులు

ఒంగోలు టౌన్: గుంటూరు రేంజ్ ఐజీగా డాక్టర్ త్రివిక్రమ్ వర్మ అందించిన సహకారం మరచిపోలేమని ప్రకాశం జిల్లా ఎస్పీ మలికా గర్గ్, బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. విశాఖపట్నం కమిషనర్‌గా బదిలీ అయిన డాక్టర్ త్రివిక్రమ్ వర్మ, ఆలయన సతీమణి సువర్ణవర్మను సోమవారం ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం, బాపట్ల జిల్లాల ఎస్పీలు, ఇరు జిల్లాల పోలీస్ అధికారులు సన్మానించి వీడ్కోలు పలికారు. ఎస్పీ మలికాగర్గ్ మాట్లాడుతూ ఐజీ పర్యవేక్షణలో ప్రతిభావంతంగా పనిచేయగలిగామని చెప్పారు. ఆయన పరిపాలన దక్షత, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందన్నారు. సిబ్బంది సంక్షేమానికి తీసుకున్న చర్యలు కలకాలం గుర్తుండిపోతాయని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఐజీ తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఐజీ సహకారంతో బాపట్ల జిలాల్లో పలు కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ఎలాంటి సమస్య అయినా సానుకూలంగా స్పందించి సమయస్ఫూర్తితో పరిష్కారం చూపగల సమర్థవంతమైన అధికారి డాక్టర్ త్రివిక్రమవర్మ అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు ఉత్తమ సేవలందిస్తానని తెలిపారు.

సిబ్బంది అభిమానానికి కృతజ్ఞతలు

ఇరు జిల్లాల ఎస్పీలు, పోలీసు అధికారులు తనపై చూపిన అభిమానానికి ఐజీ త్రివిక్రమ్ వర్మ కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలతో ఉన్న అనుబంధం ఎన్నటికీ మరువలేనిదన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో నిబద్ధతతో విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలనందించి పోలీసు శాఖ ప్రతిష్ట పెంచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత సురానా, ప్రకాశం జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఇరు జిల్లాల డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

సమస్యలను సత్వరం పరిష్కరించండి

స్పందనలో 110 అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్



స్పందనలో ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ శివశంకర్, జేసీ శ్యామ్‌ప్రసాదు



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

నరసరావుపేట: ప్రజలు నుంచి వస్తున్న అర్జీలను స్వీకరించి, పరిశీలించి వాటికి సత్వరమే పరష్కార మార్గం చూపాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి 110 అర్జీలను స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపారు. ఫిర్యాదులను కలెక్టర్‌తో పాటు జేసీ ఎ.శ్యామ్‌ప్రసాద్, డీఆర్‌ఓ కె.వి నాయకం స్వీకరించారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్లి చినమస్తాన్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కల్లి పిచ్చిరెడ్డి ఆర్థిక సహకారంతో సుమారు 150 మందికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. దాతలను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు బత్తుల మురళీ, గెల్లి వీరారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ..

జిల్లా కలెక్టర్ శివశంకర్ ఈ వారం వినూత్నంగా స్పందన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్పందనకు వచ్చిన అధికారులతో ప్రత్యేక పద్ధతిలో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలకు సేవ చేయడమే నా ప్రథమ కర్తవ్యంగా భావించి, ప్రజా సమస్యలను సత్వరం కృషి చేస్తానని ఆ ప్రతిజ్ఞలో పేర్కొన్నారు. తాను పనిచేస్తూ, తోటి ఉద్యోగులందరిలో స్ఫూర్తిని నింపేలా జిల్లాను ప్రగతి పథంలోకి తీసుకు వెళ్లేందుకు ఈ తరహా వినూత్న కార్యక్రమాన్ని కలెక్టర్ చేపట్టడం అధికారులను సైతం ఆశ్చర్యపరిచింది.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలపై శిక్షణ మ్యాన్యువల్స్ ఆవిష్కరణ...

నరసరావుపేట: జిల్లాలోని ఆరోగ్యమిత్రలు, సచివాలయ ఏఎన్‌ఎంలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న సేవల వివరాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు రూపొందించిన ట్రైనింగ్ శిక్షణ మ్యాన్యువల్ బుక్‌లెట్స్‌ను కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సోమవారం కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆవిష్కరించారు. జిల్లాలో 60మంది సచివాలయ ఏఎన్‌ఎంలు, 67మంది నెట్‌వర్క్ హాస్పిటల్ ఆరోగ్యమిత్రలకు టీంలీడర్ల ద్వారా వీటిని అందజేస్తామని కలెక్టర్ వివరించారు. ఏఎన్‌ఎం, ఆరోగ్య మిత్రలు విధులు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న వైద్యసేవల వివరాలు సమగ్రంగా ఇందులో పొందుపర్చినట్లు పేర్కొన్నారు. జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.సునీల, డీఎంహెచ్‌ఓ డాక్టర్ జి.శోభారాణి పాల్గొన్నారు. అదేవిధంగా కె.అంకారావు(జార్జి) రచించిన ప్రకృతివైద్యం అనే పుస్తకాని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆవిష్కరించి, ముందు మాటను రాశారు.

మరుగుదొడ్ల ప్రారంభం..

కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లను కలెక్టర్ ఎల్.శివకంకర్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి స్పందనకు వచ్చే ప్రజలకు ఈ మరుగుదొడ్లు ఉపయోగపడతాయన్నారు. జేసీ శ్యామ్‌ప్రసాదు పాల్గొన్నారు.

పురస్కారానికి సన్నద్ధం

- అవార్డు సాధనకు మూడు అంశాలు కీలకం
- ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు



తడి, పొడి చెత్తకు వినియోగించే డస్ట్‌బిన్‌లపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ కొలిమి షమ్మి

సత్తెనపల్లి: స్వచ్ఛత దిశగా సత్తెనపల్లి పట్టణం అడుగులేస్తుంది. ఇప్పటివరకు చేపట్టిన స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ సత్తెనపల్లి కార్యక్రమాల్లో సత్తెనపల్లి పట్టణం రాష్ట్ర, దేశస్థాయిలో గుర్తింపు పొందింది. ఈ పర్యాయం మరింత ఉత్తమ స్థానం సాధించాలనే దిశగా అధికారులు, పాలకవర్గం అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా అన్నివర్గాల వారు భాగస్వాములు అయ్యేలా ప్రజలను చైతన్య పరుస్తున్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు తోపాటు, మరుగుదొడ్ల వినియోగం, ప్లాస్టిక్ కవర్ల విక్రయాలను అరికట్టడం, తడి చెత్త, పొడి చెత్త ఇంటింటా సేకరణపై పాలకులు, అధికారులు దృష్టి సారించారు.

ఇదీ ఉద్దేశం...

స్వచ్ఛ సమాజం సాధించాలన్నా, పట్టణ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలన్నా వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ అవసరమనేది ప్రభుత్వ ఉద్దేశం. వాటి సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ద్వారా సుందర పట్టణాలను ఎంపిక చేస్తారు. 2023 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగే పోటీల్లో జిల్లాలోని అన్ని పురపాలక సంఘాలతో పాటు సత్తెనపల్లి పురపాలిక పోటీలో నిలుస్తుంది. కేంద్ర ప్రభుత్వ సూచనలతో స్వచ్ఛభారత్ మిషన్ సర్వే బృందం ప్రధానంగా మూడు అంశాలను స్వయంగా పరిశీలిస్తుంది. ఈ అంశాల్లో 9,500 మార్కులు ఉంటాయి. వాటిల్లో ప్రజా భాగస్వామ్యంతో పురపాలక సేవల్లో నాణ్యతకు 4,525 మార్కులు, పట్టణంలో ప్రత్యక్ష పరిశీలనకు 2,500 మార్కులు, పట్టణంలో ప్రజాభిప్రాయ సేకరణతో 2,475 మార్కులు ఉంటాయి.

నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం అవసరం..

పట్టణంలోని పలు ప్రాంతాల్లో మరుగుదొడ్ల గొట్టాలను నేరుగా పురపాలక కాలువల్లోకి వదిలేయడం, ఆరుబయట మల, మూత్ర విసర్జన చేయడం చేస్తున్నారు. వీటిని అరికట్టడంపై అధికారులు దృష్టి సారిస్తున్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి విధిగా ఉండాలని, సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు తోపాటు, సెప్టిక్ గొట్టాలకి దోమతెర కట్టించడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. తడి–పొడి–హానికర చెత్త సేకరణపై ప్రజలను చైతన్య పరచడం, ప్రచార ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని సమర్థవంతంగా నిషేధించడం ఈ స్వచ్ఛ సర్వేక్షణ్ లక్ష్యం. కంపోస్టు యార్డులో చెత్త పునర్వినియోగం చేయడం, మిగిలిన వ్యర్థాలను తరలించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

పట్టణం	: సత్తెనపల్లి
జనాభా	: 54,000 (2011 జనాభా లెక్కల ప్రకారం)
వార్డులు	: 31
కంపోస్ట్ యార్డులు	: 1
నిత్యం సేకరిస్తున్న చెత్త	: 22 మెట్రిక్ టన్నులు
శాశ్వత కార్మికులు	: 23 మంది
అవుట్ సోర్సింగ్ కార్మికులు	: 136 మంది

మెరుగైన ర్యాంకు సాధిస్తాం

స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మెరుగైన ర్యాంక్ సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. కౌన్సిలర్లు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది అందరి సహకారం తీసుకుంటాం, ఇప్పటికే తడి, పొడి చెత్తపై అవగాహన, ఇంటింటికీ చెత్త సేకరణతో పాటు పుర ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తున్నాం. మంచి ర్యాంక్ సాధించేలా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నాం.

–కొలిమి షమ్మి, మున్సిపల్ కమిషనర్, సత్తెనపల్లి

సంక్షేమం, అభివృద్ధే జగనన్న అజెండా

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున
- చినపరిమిలో జగనన్నే మా భవిష్యత్



మహిళకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

చినపరిమి (వేమూరు): ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. చుండూరు మండలం చినపరిమి గ్రామంలో సోమవారం జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించారు. ప్రభుత్వం పనితీరుపై ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం గృహ యాజమానుల అనుమతితో ఇళ్లకు, సెల్ ఫోనులకు స్టిక్కర్లు అంటించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేశారని, అమ్మ ఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల అకౌంట్‌లో డబ్బులు జమ చేశారని తెలిపారు. సర్పంచ్ సుభాషిణి, సొసైటీ అధ్యక్షులు సాంబరెడ్డి, తుమ్మా బసివిరెడ్డి, అవుతు బ్రహ్మానందరెడ్డి, తమ్మా పాములరెడ్డి, మోషే, పి.రాజేష్ కుమార్, అవుతు సాయిరెడ్డి, బాబిరెడ్డి పాల్గొన్నారు.

వరికపూడిసెలకు అన్ని అనుమతులూ సాధిస్తాం

- ఢిల్లీలో చివరిదశకు చేరుకున్న ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియ
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



కొత్తగా నిర్మించిన సచివాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే

వెల్దుర్తి: పల్నాడు ప్రజల చిరకాల వాంఛ వరికపూడిసెల ఎత్తిపోతల పథకం నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులనూ సాధిస్తామని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు. మండలంలోని గుండ్లపాడు గ్రామంలో రూ.25 లక్షలతో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని సోమవారం పిన్నెల్లి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏడు దశాబ్దాల నుంచి నిరీక్షిస్తున్న వరికపూడిసెల ఎత్తిపోతల పథకం నిర్మాణానికి నెల రోజులలోనే అనుమతులు తీసుకొచ్చేందుకు నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ఈ పథకం నిర్మాణానికి రూ.1,273 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపిందన్నారు. గతంలో శ్రీశైలంలో పెరిక సామాజికవర్గ అన్నదాన సత్రం స్థలం కోసం ఎన్ని యత్నాలు జరిగినా ఫలితం లేకపోయిందని, సీఎం జగన్ ప్రభుత్వం ఏర్పడగానే సత్రం నిర్మాణం కోసం 50 సెంట్ల స్థలాన్ని మంజూరు చేయించి కమిటీ సభ్యులకు అప్పగించామని గుర్తుచేశారు. గుండ్లపాడు గ్రామస్తులకు నాలుగేళ్లలో రూ.20.61 కోట్ల మేర ప్రయోజనం కల్పించామని, ఊరగుంట అభివృద్ధికి రూ.25 లక్షలు మంజూరు చేయించామని పేర్కొన్నారు. రైతులకు గోడౌన్‌ను నిర్మించేందుకు రూ.15 లక్షల నిధులు విడుదలయ్యాయని వెల్లడించారు. అనంతరం గుండ్లపాడు గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి సర్పంచ్‌గా తోట నారాయణ పదవీబాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సర్పంచ్‌గా పనిచేసిన తోట వెంకయ్య దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళటంతో నారాయణను ఎంపీడీఓ ప్రసాద్ ఇన్‌చార్జి సర్పంచ్‌గా నియమించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే పీఆర్కే పెద్దమనుషుల ఒప్పందాన్ని గౌరవించిన వెంకయ్యను, కొత్తగా బాధ్యతలు చేపట్టిన నారాయణను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం మూడు జిల్లాల రీజినల్ కో– ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ చింతా శివరామయ్య, జెడ్పీటీసీ కేతావత్ రూప్లీ బాలునాయక్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాయంకుల గోపాల్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, సర్పంచ్‌లు పిన్నెల్లి వెంకటరెడ్డి, రవీంద్రానాయక్, సైదారెడ్డి, తోట బ్రహ్మయ్య, దేరంగుల ఏగయ్య, బూడిద వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు సబ్బసాని కోటిరెడ్డి, చింతా ఆదినారాయణ, తోట ఆంజనేయులు, తోట శ్రీనివాసరావు, ఉప్పుతోళ్ల కృష్ణ, జవిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి శ్రీకారం

- అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరిద్దాం
- బాధితుల పక్షాన నిలుద్దాం
- ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- స్పందన– జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 51 ఫిర్యాదులు



బాధితుల సమస్యను వింటున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట: స్పందన కార్యక్రమాన్ని మరింత నవీకరించి జగనన్నకు చెబుదాం అనే కొత్త ప్రతిష్టాత్మక ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పల్నాడు పోలీసులు శ్రీకారం చుట్టారు. సోమవారం ఈ కార్యక్రమాన్ని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రజల నుంచి 51 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరిద్దామని, బాధితుల పక్షాన నిలుద్దామని అధికారులకు సూచించారు. అర్జీలలో ఆర్థిక, ఆస్తి, కుటుంబ సమస్యలకు సంబంధించినవే ఎక్కువ ఉన్నాయి. ప్రజలకు ఫిర్యాదులు రాసిపెట్టేందుకు పోలీసు సిబ్బంది సహకరించారు. అనంతరం అర్జీదారులకు ఉచిత భోజన సదుపాయం కల్పించారు. ఎస్పీ, ఇతర అధికారులు స్వయంగా వడ్డించారు. జిల్లా అదనపు అడ్మిన్ ఎస్పీ జి.బిందు మాధవ్, డీఎస్పీలు సి.విజయభాస్కరరావు, బి.ఆదినారాయణ, దిశ డీఎస్పీ యు.రవిచంద్ర, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

మోసం చేశారు.. న్యాయం చేయండి



నేను దివ్యాంగుడిని. సత్తెనపల్లి రోడ్డులో ఉంటాను. మా ఇంటి పక్కన అద్దెకు ఉండే ఓ కుటుంబం నాపై ఆదరణ చూపిస్తున్నట్టు నటించింది. నాకు తల్లిదండ్రులు లేకపోవడంతో భోజనం అందిస్తూ మాయమాటలతో నమ్మించింది. నా వద్ద రూ.6 లక్షలు తీసుకుంది. ఇప్పుడు తిరిగి ఇవ్వమంటే దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు. ప్రస్తుతం వినుకొండ రోడ్డులోని తోడూ–నీడ ఆశ్రమంలో ఉంటున్నా. డబ్బులు గట్టిగా అడుగుతున్నానని నన్ను చంపేందుకు ఆ కుటుంబం యత్నించింది. న్యాయం చేయండి.

– కొత్తూరి ప్రసాద్, దివ్యాంగుడు, వినుకొండరోడ్డు, నరసరావుపేట

పౌరోహిత్యం చేయకుండా అడ్డుకుంటున్నారు



నా సోదరుడు స్థానిక రాజకీయ నాయకులతో కలిసి నన్ను పౌరోహిత్యం చేయకుండా అడ్డుకుంటున్నాడు. మా తల్లిదండ్రులకు మోర్జంపాడులో లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉంది. మేము ఐదుగురం అన్నదమ్ములం. అందులో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు. మరో సోదరుడు, నేను కలిసి వంతుల వారీగా ఆలయంలో పురోహితులుగా చేయాలని తల్లిదండ్రులు మాకు రాసిచ్చారు. అయితే 2021 నుంచి పురోహితునిగా చేస్తున్న నా సోదరుడు అతని వంతు పూర్తయినా నాకు విధులు అప్పజెప్పకుండా వేధిస్తున్నాడు. దీనికి స్థానిక రాజకీయనాయకులు వంతపాడుతున్నారు. న్యాయం చేయండి.

– హంసావత్ రామానాయక్, మోర్జంపాడు, మాచవరం మండలం

కానిస్టేబుల్ మోసం చేశాడు

నన్ను రెండో పెళ్లిచేసుకున్న గుంటూరు క్లూస్ టీమ్ కానిస్టేబుల్ ఆరునెలల అనంతరం నీవు అందంగా లేవు, వయస్సు ఎక్కువగా ఉందంటూ వేధించి ఇంటి నుంచి వెళ్లగొట్టాడు. నాకు కూడా రెండో వివాహం. వివాహం సందర్భంగా నా సోదరుడి వద్ద నుంచి కట్నకానుకలు తీసుకొని ఇంటి నుంచి బయటకు వెళ్లగొట్టారు. దీనికి కానిస్టేబుల్ సోదరి కారణం. వారిపై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయండి.

–షేక్ షకీరా, ఇస్లాంపేట, నరసరావుపేట

బంగారు గొలుసు లాక్కుని ఇవ్వట్లేదు

గ్రామంలో మా ఇంటి పక్కనే ఉన్న స్థలం వివాదంలో కొంతమంది మాపై దాడిచేసి బంగారు గొలుసు, సెల్‌ఫోన్ లాక్కున్నారు. పోలీసులను ఆశ్రయిస్తే సెల్‌ఫోన్ ఇచ్చి మూడు సవర్ల బంగారు గొలుసు ఇవ్వట్లేదు. గొలుసు ఇప్పించి న్యాయం చేయండి.

– అచ్చి లక్ష్మీదివ్య, నల్లగార్లపాడు, రొంపిచర్ల మండలం

డీఎస్పీ కేసన సేవలు ఎనలేనివి



డీఎస్పీ వెంకటేశ్వరరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, ఎమ్మెల్యే కరణం బలరాం

- నివాళులర్పించిన ఎంపీ మోపిదేవి, ఎమ్మెల్యే కరణం బలరాం, ఎస్పీ వకుల్ జిందాల్
- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

నిజాంపట్నం: పోలీస్ శాఖకు డీఎస్పీ కేసన వెంకటేశ్వరరావు అందించిన సేవలు ఎనలేనివని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. నిజాంపట్నం మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన కేసన వెంకటేశ్వరరావు(58) పోలీస్ శాఖలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తూ ఈనెల 8వ తేదీ రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం అచ్యుతాపురం గ్రామంలో డీఎస్పీ కేసన వెంకటేశ్వరరావు మృతదేహాన్ని ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు సందర్శించి నివాళులర్పించారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ డీఎస్పీ కేసన వెంకటేశ్వరరావు మృతి ఎంతో బాధాకరమని అన్నారు. పోలీస్ శాఖకు ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. డీఎస్పీ వెంకటేశ్వరరావు మృతదేహాన్ని పలువురు పోలీస్‌శాఖ అధికారులు, సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు.

పోలేరమ్మ తల్లీ.. కల్పవల్లీ..

- నేడు కొండపాటూరులో తిరునాళ్ల
- సుందరంగా ముస్తాబైన ఆలయం

కొండపాటూరు(కాకుమాను): కొండపాటూరు పోలేరమ్మ తల్లి తిరునాళ్లకు ఆలయం సుందరంగా ముస్తాబైంది. ఏటా రబీ వ్యవసాయ పనులు పూర్తయిన తరువాత వచ్చే తిరునాళ్ల కావడంతో ఈ జాతరకు విశిష్టత ఉంది. జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. మంగళవారం తిరునాళ్లను భారీస్థాయిలో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. సందర్శకుల ఆహ్లాదం కోసం రంగుల రాట్నాలు, జెయింట్‌వీల్స్ ఏర్పాటు చేశారు. వేసవి దృష్ట్యా దేవస్థానం చుట్టూ చలువ పందిళ్లు వేసినట్లు ఆలయ చైర్మన్ రామినేని నాగవేణి తెలిపారు. పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎస్‌ఐ రవీంద్ర తెలిపారు. వాహన రాకపోకలపై ఆంక్షలు విధించినట్టు వివరించారు.



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

పోలీసుల సంరక్షణలో బధిర బాలుడు



తెనాలి రూరల్: ఎక్కడ నుంచి వచ్చాడో.. ఎలా వచ్చాడో తెలియదు గానీ తెనాలి మండలం పెదరావూరులో సోమవారం సాయంత్రం గుర్తు తెలియని బధిర బాలుడు గ్రామస్తులకు కనపడ్డాడు. గ్రామానికి చెందిన వాడు కాదని నిర్ధారించుకున్న వారు చివరకు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి బాలుడిని స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఎస్‌ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు బాలుడి నుంచి వివరాలు సేకరించేందుకు యత్నించినా, వివరాలు చెప్పలేకపోతుండడంతో తమ సంరక్షణలోనే ఉంచారు.

నేడు చెన్నకేశవుని దివ్య రథోత్సవం



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి



ఉత్సవానికి సిద్ధంగా ఉన్న రథం

మాచర్ల: పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దివ్య రథోత్సవం మంగళవారం జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న చారిత్రక ఆలయం కావటంతో ఈ రథోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఉత్సవం కోసం స్వామి రథాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ట్రస్టు బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఐ.సాంబయ్య, ధర్మకర్త సుంకే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగే రథోత్సవంలో ముఖ్య అతిథులుగా వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం మూడు జిల్లాల రీజినల్ కన్వీనర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పాల్గొననున్నారు.

టెన్త్ పరీక్ష కేంద్రం తనిఖీ

ఈపూరు : పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని పల్నాడు జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ చెప్పారు. ఈపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదోతరగతి పరీక్ష కేంద్రాన్ని ఆయన సోమవారం తనిఖీ చేశారు. పరీక్ష ప్రారంభం నుంచి ముగిసే వరకు ఆయన పరీక్ష కేంద్రంలోనే ఉన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా అంతటా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, జిల్లాలో 126 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, నిరంతర పర్యవేక్షణ కోసం 48 సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. క్వాలిటీ పరీక్షల కోసం ప్రభుత్వం కట్టుదిట్ట చర్యలు తీసుకుంటుందని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. కాపీయింగ్ జరగడానికి ఎక్కడా ఆస్కారం లేదని, పొరపాటున ఎక్కడైనా జరిగితే విద్యార్థులను డిబార్ చేయడంతోపాటు అక్కడ ఉన్న సిబ్బందిని కూడా సస్పెండ్ చేసేందుకు వెనకడుగు వేసేదిలేదన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రుద్రవరంలో మూడు పూరిళ్లు దగ్ధం

రుద్రవరం(ముప్పాళ్ల): ప్రమాదవశాత్తూ మంటలు వ్యాపించి మూడు పూరిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఆరు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలాయి. ఈ దుర్ఘటన రుద్రవరంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గోళ్ళ రమణమ్మకు చెందిన ఇంట్లో మూడు కుటుంబాలు వేర్వేరుగా నివసిస్తున్నాయి. అందరూ పొలం పనులకు వెళ్ళిన సమయంలో ఇంటికి నిప్పు అంటుకుంది. ఈదురుగాలులకు అవి చెలరేగి పక్కనే ఉన్న మరో రెండిళ్లకు వ్యాపించాయి. గమనించిన స్థానికులు మంటలను ఆర్పే యత్నం చేసినా ఫలితం లేకపోయింది. గోళ్ల రమణమ్మ ఇంటితోపాటు గోళ్ళసైదమ్మ, షేక్‌సాయిబా గృహాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న నరసరావుపేట అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. సుమారు రూ.15లక్షలకుపైగా ఆస్తినష్టం జరిగి ఉంటుందని రెవెన్యూ అధికారులు అంచనా వేశారు. ఘటనా స్థలాన్ని తహసీల్దార్ ఎం.భవానిశంకర్, సర్పంచ్ రాప్రోలు వెంకటకృష్ణారెడ్డి పరిశీలించి తక్షణ సాయంగా బాధిత కుటుంబాలకు 25కేజీల చొప్పున బియ్యాన్ని అందించారు.

మెగా డ్రైవ్ ద్వారా 10,500 సరిహద్దురాళ్ల ఏర్పాటు

– అధికారులకు కలెక్టర్ శివశంకర్ ఆదేశం

నరసరావుపేట: జిల్లా వ్యాప్తంగా భూ రీసర్వేపై మెగాడ్రైవ్ నిర్వహించి ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు 10,500 సరిహద్దు రాళ్లు వేయించడానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ అధికారులను కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాదు, ఆయా శాఖల ప్రత్యేకాధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. పల్నాడు జిల్లాలో సంక్షేమం, అభివృద్ధి పథకాలపై సమీక్ష చేశారు. అభివృద్ధి పనుల్లో వెనుకబడిన 10 మండలాల అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ ఈకేవైసీ త్వరగా చేపట్టాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు. పోషకాహార పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇన్ ఫ్లూ ఎంజా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

అద్దంకి: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభించిన ఘటన అద్దంకి–నార్కెట్‌పల్లి రహదారిలోని నల్లవాగు వద్ద సోమవారం జరిగింది. ఓ వెంచర్‌లో వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతుడి వివరాలు సేకరించారు. మృతుడి తలపై గాయాలు ఉండటంతో ఎవరైనా చంపేసి ఉంటారనే కోణంలో విచారణ చేపట్టారు. మృతుడు వినుకొండ మండలం నాగులవరం గ్రామానికి చెందిన ఓరుగంటి స్వామి (34)గా గుర్తించారు. ఇతను కొరిశపాడు మండలం బొడ్డువానిపాలెం గ్రామంలోని ఓ రైస్ మిల్లులో పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి తన బైకుపై స్వామి అద్దంకి వస్తుండగా దుండగులు హత్య చేసి ఉండవచ్చని బంధువులు భావిస్తున్నారు.

ఆత్మకూరులో వివాహిత ఆత్మహత్య

మంగళగిరి: ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన నగర పరిధిలోని ఆత్మకూరులో సోమవారం జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆత్మకూరుకు చెందిన మోర్ల శాంతబాబు, సాయి హారిక(19) ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఇటీవల భర్త శాంతబాబు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎంతో ఇష్టపడి కులాలను లెక్కచేయకుండా పెద్దలను కాదని పెళ్లి చేసుకున్న భర్త ఆత్మహత్యతో మానసికంగా కుంగిపోయిన సాయి హారిక సోమవారం అదే నివాసంలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. తన ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని, తన భర్త లేని జీవితం తనకు వద్దని సూసైడ్ లెటరు రాసింది. దీంతో రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట.Gnt 8008145999

COACHING

■ షార్ట్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2023. అత్యుత్తమ ఫాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. సంప్రదించండి: శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు 73865 51911, 73967 55801

HOME TUTION

■ Physics & Chemistry సబ్జెక్టులకు NEET, IIT, EAMCET, CBSE, ICAR లకు సీనియర్ లెక్చరర్స్‌చే విద్యాబోధన. సంప్రదించండి సెల్: 9866324681.

REAL ESTATE

■ గుంటూరు సిటీకి అతి సమీపంలో 24/7 రవాణా చేరువలో బుడంపాడు సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కాలేజి దగ్గర నిర్మాణానికి అనువైన ప్లాట్స్ కలవు. MSV ప్రాపర్టీస్. 9966020607

SERVICES

■అతి తక్కువ వడ్డీతో ఇల్లు, వ్యక్తిగత టేక్ ఓవర్, మార్టిగేజ్ లోన్స్ కలవు. CIBIL స్కోర్ తక్కువ ఉన్న ఫైనాన్స్ ఇవ్వబడును. ఏజెంట్లు కావలెను. ✆ 9115551443.

BUSINESS OFFER

■నూతనంగా ప్రారంభం అవుతున్న ప్రవేటు లిమిటెడ్ కంపెనీకు ఏజెంట్స్ కావలెను. మంచి కమీషన్, ప్రతి నెల ఆదాయం. గుంటూరు 8464001188

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థల లో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ 96590 57777

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

WANTED

■ గుంటూరు, తెనాలి, పొన్నూరు, రేపల్లె, బాపట్ల నరసరావుపేట, చిలకలూరిపేట, ఒంగోలు, అమరావతి బ్యాంకులలో పనిచేయుటకు ఉద్యోగ అవకాశములు కలవు. Qul:7th-PG, Sal:18000-35000 7386879373

■Need a marketing executive / PRO to work for a physiotherapy hospital. Qul:any degree with good communication skills. Min:1-2y experience in marketing. Sal:15K-20K (Based on their experience and communication skills)+TA+10% incentives. location:Guntur 8099421176

■ హెవీ లైసెన్స్ కలిగిన అప్పీ ఆటో డ్రైవర్ కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 8142842888, 8712346578

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 77308 99508

■ అతిథిగృహ ఫుడ్స్, లక్ష్మీపురం, గుంటూరులో పనిచేయుటకు 5సం॥ల అనుభవం గల సేల్స్ గర్ల్స్ కావలెను. జీతం:రూ.15000/-, టైం: 8am-9pm/9am-10pm అనుభవం లేని వారికి కూడా తీసుకొనబడును. వయస్సు: 18 నుండి 30సం॥లు సంప్ర॥ 9866971898

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అకౌంటెంట్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. వయస్సు: 55సం॥ లోపు. 8639281124, 9912138781

■ గుంటూరులోని ప్రముఖ పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు PRO's మరియు ఆయాలు కావలెను. సంప్ర॥ 8885590905

■ గుంటూరు ఏలూరు బజారులోని హోల్ సేల్ ఫ్యాన్సీ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గరల్స్ P/F కావలెను 9849139397

■ AGM/ RM/ BM కావలెను. P.G., బిజినెస్, అడ్మినిస్ట్రేషన్, అకౌంట్స్, రికవరీ డిపార్ట్‌మెంట్స్‌లో 10 సం॥ అనుభవం. రెజ్యూమ్‌లను hoadvjobs@gmail.com కు పంపగలరు.

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్ ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9058509588

■ పంజాబ్‌నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్,ఇన్సూరెన్స్ మేనేజర్స్, అడ్వైజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్ శాలరీ+ ఇన్సెంటివ్+ కమీషన్ ఉచిత ట్రైనింగ్ & జాబ్ 9849839400

■ ప్రముఖ సంస్థ నందు చిలకలూరిపేటలో పని చేయుటకు స్త్రీ/పు కావలెను. అ: 7th-డిగ్రీ P/F, వ: 18-35సం॥, జీ: 12-30 వేలు. 9030863434, 8801227266

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 9063132743

■ Raavis Unisex Salon నందు పని చేయుటకు కంప్లీట్ బ్యూటీషియన్ వర్క్ వచ్చిన లేడీ బ్యూటీషియన్ కావలెను. విద్యానగర్ 1వ లైను, గుంటూరు. 8790257566

■ సెక్యూరిటీ గార్డ్స్: గుంటూరు ఆటో నగర్ మరియు పరిసర ప్రాంతములలో 12గం॥ డ్యూటీ చేయుటకు కావలెను. జీతం: 12000 9030330666

■శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఒంగోలు, చీరాల, అద్దంకి మార్కాపురం,దర్శి, గిద్దలూరు, కందుకూరులో పనిచేయుటకు రికవరి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Y.30లోపు Q:ఇంటర్/డిగ్రీ,టూవీలర్‌తప్పనిసరి 9885828535

■మ్యాన్ పవర్ & సెక్యూరిటీ ఫీల్డ్‌లో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Contact : Mega Group Man Power & Security. Cell : 70326 10569, 70931 25169.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

■ IBM కంపెనీలో GNTR లోని వివిధ మండలాల్లో ASM & BM గా పనిచేయుటకు 50 మంది ఫ్రెషర్స్ కావలెను. అ:10th, Inter, Degree, Diploma P/F ట్రైనింగ్‌లో 9000 తరువాత 25000, సంపాదన ఇంటర్వ్యూ, ఈ రోజు డేట్. సంప్ర॥ 9010430209

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెంటర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, 3వ అంతస్తు, కెనరా బ్యాంక్ పైన, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ – 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎ. మార్క్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 98498 91226, ఆస్తి తనిఖీ కొరకు : 88866 40777

ఇ–వేలం అమ్మకం ప్రకటన

[illegible] SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద [illegible] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా [illegible] (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి పై [illegible]

[illegible] : 1) [illegible] 2) శ్రీ [illegible] ఫ్లాట్ నెం.402, [illegible] గుంటూరు-522006. 3) శ్రీమతి [illegible] ఫ్లాట్ నెం.402, [illegible] గుంటూరు-522006 మరియు [illegible] డోర్ నెం.13-6-21, [illegible] గుంటూరు-522001. 4) శ్రీ [illegible] డోర్ నెం.21-147-58E, [illegible] గుంటూరు-522006.
డిమాండ్ నోటీసు తేది: 18-03-2019 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.18-03-2019 నాటికి రూ.1,46,08,630/- + వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు తీసివేయబడును)

షెడ్యూల్ స్థిరాస్తి వివరములు (ఆస్తి ఐడి : SBIN200000731552) : శ్రీమతి [illegible] (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1801/2010, తేది.09-07-2010 ప్రకారం): [illegible] 1840.00 [illegible] 44.73 [illegible] 1190.00 [illegible] (1016 ప్లింత్ ఏరియా + 174 కామన్ ఏరియా) [illegible] ఫ్లాట్ నెం.503. [illegible] (184.00 [illegible]) [illegible] (90.00 [illegible]) [illegible] (184.00 [illegible]) [illegible] (90.00 [illegible]) [illegible]

రిజర్వు ధర : రూ.13,00,000/- ధరావత్తు : రూ.1,30,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ–వేలం తేదీ : 08-05-2023 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-04-2023 నుండి 06-05-2023 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ–వేలం యొక్క నియమ నిబంధనలు
1) [illegible] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices [illegible] https://www.mstcecommerce.com/auctionhome/ibapi. [illegible] 033-22901004 [illegible]
2) [illegible]
గమనిక : [illegible] MSTC [illegible] (Pre-Bid EMD) [illegible] MSTC [illegible]
తేది: 10-04-2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా